

ఉగ్గంపల్లిలో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

దంతాలపల్లి/చిన్నగూడూరు, అక్టోబర్ 31: బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రెడ్యా నాక్ మంగళవారం పరామర్శించారు. దంతాలపల్లి మండలం రేపోణి గ్రామంలో మరికంటి ఉదయ్‌కిరణ్ ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందగా ఎమ్మెల్యే మృతుడి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, సర్పంచ్ నాగిరెడ్డి శైలజ, వైస్‌ఎంపీపీ కొంపెల్లి పద్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లికి చెందిన మాలోత్ చినమక్తు అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా ఎమ్మెల్యే మృతుడి పార్థివదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు కొమిరెల్లి, రాము ఉన్నారు.

## కుమ్రం భీమ్‌కు ఘన నివాళి

బయ్యారం, అక్టోబర్ 31: కుమ్రం భీమ్ 83వ వర్ధంతి సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కుమ్రం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం వెంకటేశ్వర్లు , మండల అధ్యక్షుడు కొర్స నరేశ్ మాట్లాడుతూ కుమ్రం భీమ్ జల్, జంగిల్, జమీన్ కోసం ఆదివాసుల స్వయం ప్రతిపత్తి కోసం వీరోచితంగా పోరాడారని తెలిపారు. ఆదివాసీలు అభ్యున్నతికి పాటుపడిన కోమరం భీం ఆదర్శంగా తీసుకొని, యువత ముందుకుసాగుతూ ఆదివాసీ చట్టాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పొనక కోటేశ్వర్‌రావు, ఎల్లబోయిన జంపయ్య, గీతపల్లి సమ్మయ్య, వర్స బాబురావు, ఈసం పురుషోత్తం, చార్ప శ్రీను పాల్గొన్నారు.

# రెడ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బీఆర్‌ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర**



ఎల్లంపేటలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర

మరిపెడ, అక్టోబర్ 31: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ యువ నాయకుడు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవి చంద్ర అన్నారు. మండలంలోని ఎల్లంపేటలో డోర్నకల్, కురవి, మరిపెడ మండలాలకు చెందిన పలువురు కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలకు పలు సూచనలు చేశారు. సమితి అధ్యక్షుడు మొదలు క్యాబినేట్ మంత్రిగా ఉన్న సమయంలోనూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మారుమూల మచ్చతండాలోనే సాధారణ జీవనం కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. స్థానికేతరులకు అవకాశం ఇస్తే ప్రజలకు అవస్థలు తప్పవన్నారు. తండాలకు తారురోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఉమ్మడి రాష్ట్రంలోనే రెడ్యాకే దక్కిందన్నారు. కార్యకర్తలు నెల రోజులు కష్టపడితే ఐదేళ్లు కంటికి రెప్పలా కాపాడుకుంటామని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రానున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇంటింటికీ సన్నబియ్యం, రూ.16వేల రైతుబంధు, రూ.5లక్షల సీఎం కేసీఆర్ బీమా, రూ.400కే వంట గ్యాస్, సౌభాగ్యలక్ష్మి కింద పేద కుటుంబాలకు రూ.3వేలు అందజేస్తుందని తెలిపారు. నాయకులు రామనాథం పాల్గొన్నారు.

# ప్రశాంత పోలింగ్‌కు సహకరించాలి

కొత్తగూడ/గంగారం, అక్టోబర్ 31: ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు సహకరించాలని మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. కొత్తగూడ మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. గూడూరు సీఐ ఫణీదర్, కొత్తగూడ, గంగారం ఎస్సైలు పాల్గొన్నారు. గంగారం పోలీస్ స్టేషన్‌ను మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ తనిఖీ చేశారు. రికార్డులు, ఆయుధాల పనితీరును పరిశీలించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్సై దిలీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గంగారం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

## సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



మహబూబాబాద్ రూరల్: పదేండ్ల కింద నా భర్త అనారోగ్యంతో చనిపోయిండు. అప్పటి నుంచి కూలి పనులు చేసి నా కొడుకు వినోద్ చదివించిన. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలోనే చదివిండు. పోలీస్ నౌకరి కావాలని ఉండేది. తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం పెట్టిన ఫ్రీ కోచింగ్ తీసుకున్నడు. దోస్తులతో కలిసి రోజూ ప్రాక్టీస్ చేసిండు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిండు. సీఎం కేసీఆర్ పాలన వల్లే ఎలాంటి పైరవీ లేకుండా ఉద్యోగం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో డబ్బులు ఉంటేనే నౌకరి ఇచ్చేవాళ్లు. తెలంగాణ ప్రభుత్వం చదివిన అందరికీ నౌకర్లు కల్పించింది. మా లాంటి పేద కుటుంబాలం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

*– కొమిరె సారమ్మ, వేంనూరు గ్రామం*

## శ్రమకు తగిన ప్రతిఫలం దక్కింది



కేసముద్రం: సీఎం కేసీఆర్ కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి కార్యదర్శి ఉద్యోగాలు ఇవ్వడం వల్ల మా కొడుకు అశోక్‌కు ఉద్యోగం వచ్చింది. నిరుపేద కుటుంబానికి చెందిన నేను, నా భార్య ఉప్పలమ్మతో కలిసి కూలీ పని, గొర్రెలను కాస్తూ బతుకుతున్నాం. ఒక్కగానొక్క కొడుకు అశోక్‌ను కష్టపడి చదివించాం. చిన్న తనం నుంచే బాగా చదివాడు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యదర్శుల నియామకం చేపట్టారు. దీంతో మా కొడుకు కష్టపడి చదివి ఉద్యోగం సాధించాడు. ఎవ్వరికీ లంచం ఇవ్వలేదు. పరీక్షలో మంచి మార్కులతో ఉద్యోగం పొందాడు.

*– దాసరి రాములు, కల్వాల*



కురవి(సీరోలు): ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



డోర్నకల్ : మన్నెగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు



చిన్నగూడూరు: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు



## పైరవీలు లేకుండా ఉద్యోగం

నర్సింహులపేట: నేను ఆటో, నా భార్య కూలికి పోతేనే కుటుంబం గడిసేది. నాకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. డిగ్రీ వరకు చదివించాను. నా కొడుకు దేవగౌడ్ 2018లో పోలీస్ కానిస్టేబుల్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. 2019లో పరీక్ష పాసై ఉద్యోగం సంపాదించాడు. ఎలాంటి పైరవీలు లేకుండా ఉద్యోగం వచ్చింది. నా కొడుక్కు ఉద్యోగం వచ్చాక సంతోషంగా ఉన్నాం. నా పెద్ద కుమార్తెను ఇల్లందులోని వడిశెట్టి రాజేశ్‌తో పెళ్లి చేశాను. ఎవరికీ రూపాయి ఇవ్వకుండా కల్యాణలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకుంటే రూ.1,00,116 ఇచ్చారు. ప్రభుత్వానికి అండగా ఉంటాం.

# బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలి

నర్సింహులపేట, అక్టోబర్ 31 అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి కోరారు. మంగవారం మండలంలోని ఫకీరతండా వస్రంతండా గ్రామపంచాయతీ పరిధిలోని తండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను అమలు చేసిన చేసి చూపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రూ.400కే గ్యాస్ సిలిండర్, బీమా, సన్నబియ్యం, పింఛన్లు పెంపు, రైతుబంధు పెంపు వంటి పథకాలను మ్యానిఫెస్టోలో చేర్చారని వివరించారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి డీఎస్ రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరారు. సర్పంచ్ శంకర్‌నాయక్, గుగులోత్ రమేశ్, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, రాములు, చెన్న, విక్రమ్, వెంకన్న ఉన్నారు.

### కాంపల్లిలో..

కురవి(సీరోలు): సీరోలు మండలం కాంపల్లిలో సర్పంచ్ తోట శోభారాణి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ ముందుకుసాగారు. పార్టీ మండల నాయకుడు తోట రమేశ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధిస్తే గ్రామాలు మరింత అభివృద్ధిని చెందుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు గ్రామాలు ఏ పరిస్థితుల్లో ఉండేవో ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. సీఎం కేసీఆర్ పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులను దూరం చేశారని, అడవుల శాతం తగ్గి, వర్షాలు రాకపోవడంతో హరితహారం తీసుకువచ్చారని, కల్యాణలక్ష్మి పథకంతో బాల్యవివాహాలు లేవని, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడికతీతతో భూ గర్భజలాలు పెరిగాయని, మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు అందుతోందని వివరించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు పెద్ది వెంకన్న, కాంపల్లి సొసైటీ వైస్ చైర్మన్ కొత్త కొండ శ్రీను, ఉప సర్పంచ్ తలకొప్పుల చందయ్య, రేపాల శేషు, దుంపటి శ్రీపాల్, కొళ్ల నరేశ్, పెరుగు రాజు పాల్గొన్నారు.

### మన్నెగూడెంలో..

డోర్నకల్/చిన్నగూడూరు: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని మన్నెగూడెంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీటీసీ కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో గురించి ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు పొడిశెట్టి రామనాథం, రామ్మూర్తి పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం మన్నెగూడెంలో బీఆర్‌ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ఓటర్లకు వివరించారు. బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు వల్లూరి వెంకటరెడ్డి, కేసముద్రం మార్కెట్ మాజీ డైరెక్టర్ బంటు ఉపేందర్ మాట్లాడారు. సర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్ సునిత రామకృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



మరిపెడ: ప్రచారం చేస్తున్న వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి



నర్సింహులపేట: వస్రంతండాలో ప్రచారం

### సన్నబియ్యం.. రూ.400కే వంట గ్యాస్

మరిపెడ: బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే సన్నబియ్యం, రూ.400కే వంట గ్యాస్ అందించి పేదల కష్టాలను తొలగిస్తుందని ఎంపీపీ గుగులోత్ అరుణరాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారద రవీంద్రనాయక్, మరిపెడ మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి ఓటర్లకు వివరించారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంతో పాటు తండధర్మారం, తానంచర్ల, బీచ్‌రాజుపల్లి, ఉల్లేపల్లి, ఎల్లంపేట, రాంపూరం, నీలికుర్తి తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపుకోసం విస్తృతమైన ప్రచారం నిర్వహించారు. లక్‌పతి, చిర్రబోయిన ప్రభాకర్, నాతి క్రిష్ణ, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, చింతల వెంకన్న, గంట్ల నాగమణి శ్రీనివాస్ రెడ్డి, పానుగోత్ వెంకన్న, సయ్యాద్ లతీఫ్, మాచర్ల భద్రయ్య పాల్గొన్నారు.

## కొడుకే ఆసరైండు



మాది పేద కుటుంబం. వ్యవసాయం, కూలి పనులు చేసి బతుకుతున్నాం. నాకు ఇద్దరు బిడ్డలు, కొడుకు. పేదరికంతో ఇబ్బంది పడ్డా. వారిని కష్టపడి చదివించాం. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2019లో కొడుకు మోతీలాల్‌కు జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి మాకు కొడుకే కొండంత ఆసరా అయిండు. ఇప్పుడు హాయిగా జీవిస్తున్నాం.

*– మాలోత్ బుల్లి, బంజర తండా, బయ్యారం*